# రెండూ వయసులే!



పెమ్మరాజు సంధ్యారాణి

ఒకే వయసువాళ్ళ మధ్య స్నేహం బాగా వృద్ధిచెందుతుంది అని నా గట్టి నమ్మకం.

రావుతో పరిచయం కాకుండా వుంటే ఇంకా ఆ నమ్మకంతోనే వుండేవాణ్ణి. కానీ వయసుకీ, స్నేహానికీ ఎటువంటి సంబంధమూ లేదు అనే విషయాన్ని ఎంతో పరిచయమైన ఈ ఆర్నెల్ల కాలం ధృవపరచేసింది.

ఉద్యోగరీత్యా నేను హైద్రాబాద్ చేరుకుని ఆర్నెల్లయింది. ఈ ఆర్నెల్లలో కనీసం అరవైమందైనా పరిచయమయ్యారు. కానీ ఎవ్వరితోనూ పెంపొం

## చెత్తకుండీలో జుత్తు

బార్బర్ షాపుల్లో
గొరిగిపారేసిన
బారెడేసి జుట్టును
తననెత్తి కెత్తుకుని
భరిస్తున్న మున్సిపాల్టీ
చెత్తకుండీ
నా కళ్ళక్కనిపిస్తోంది
గారడీ చేసే స్వామిలాగ
నా మనస్సుకు అన్పిస్తోంది
దేన్నైనా ఆరగించే భూతంలాగ.

**భాగవతుల సుబ్రహ్మణ్యం**

దని స్నేహం రావుతోనే పెంపొందింది.

అతను నాకన్నా ఏడెనిమిదేళ్ళు పెద్దవాడు!

వయసులోనేకాదు, వుద్యోగంలో కూడా అతను నాపైమెట్టు మీదే వున్నాడు! కాకపోతే ఇద్దరం వుండడం ఒకే ఏరియాలో.

ఆఫీస్‌లోనే కాకుండా వచ్చేప్పుడు, వెళ్ళేప్పుడు కూడా కొంత సమయాన్ని కలిసి వెచ్చించాల్సి వచ్చేది.

సక్రమంగానే పరిచయం పెరిగి ఒకళ్ళ ఇంటికి మరొకళ్ళ రాకపోకలు మొదలయ్యాయి.

వంటరిగాణ్ణి-సారూప్ అతనికి ఏమైనా రిలీఫ్‌ని ఇచ్చేదో లేదోగాని, వాళ్ళింటికి వెళ్ళడం నాకుమాత్రం 'హోమ్‌సిక్'ని దూరం చేసేది.

శారద అన్నివిధాలా అతనికి తగ్గ భార్యే!

వాళ్ళిద్దరి ఆప్యాయత, నాహైద్రాబాద్ జీవితానికి జీవాన్ని ఇచ్చింది. వీళ్ళతో పరిచయం కాకుండావుంటే వుద్యోగంలో చేరిన మర్నాటినించే మావూరివేపు ట్రాన్స్‌ఫర్ చేయించుకోవడానికి ప్రయత్నించేవాణ్ణేమో!

ఆఫీస్‌కి శలవు వచ్చిందంటే వాళ్ళింటికి భోజనానికి వెళ్ళక తప్పదు.

భోజనం. కబుర్లు పేకాట.... సినిమా....

ఇట్టే గడిచిపోతుంది రోజు!

అలవాటు ప్రకారం ఆ ఆదివారం నాడూ పదిగంటలకల్లా బయల్దేరాను రావు వాళ్ళింటికి.

దార్లో చలపతి నిలబెట్టేశాడు.

డిగ్రీ అయింతర్వాత అదే అతన్ని కలవడం!

ఆకబుర్లు, ఈకబుర్లు
గంట గడిచిపోయింది...!
పదకొండు!

ఆఫీస్‌కైనా ఆలశ్యంగా వెళ్ళుగాని, మా ఇంటికి వచ్చేప్పుడు మాత్రం ఆలశ్యంగా రావద్దనే వార్నింగ్‌ని ఎప్పుడో ఇచ్చాడు! ఇంకా తనెందుకు రాలేదా అని వాళ్ళిద్దరూ ఎదురు చూస్తుంటారు ఇంక ఆలశ్యం చెయ్యడం బావుండదు.

మళ్ళీ కలుస్తానని, చలపతి అడ్రస్ తీసుకుని రావు ఇంటివేపు బయల్దేరాను.

ఇవాళ అతని చేతిలో చివాట్లు తప్పవు.

ఆలోచనల్తో సంబంధంలేకుండా అడుగులు గబగబా పడసాగాయ్.

రావు ఇంటికి చేరుకోవడానికి మరో ఐదునిముషాలు పట్టాయ్.

వాళ్ళింటికి వేళ్ళాడుతున్న తాళాన్ని చూడగానే గుండె ఝల్లుమంది—

కొంపదీసి వీళ్ళు నాకోసమే వెళ్ళలేదు కదా?

రకరకాల ఆలోచనల్తో వెనుదిరిగాను

"ఏయ్ రఘూ. ..!" వెనుకనించీ వచ్చిన కేకతో అడుగు ముందుకు పడలేదు.

చటుక్కున వెనక్కి తిరిగాను.

వాళ్ళ పక్క వాటాలోంచీ బయట

కొచ్చాడు రావ్

అదేమిటి! సాధారణంగా అతను వాళ్ళింటికి వెళ్ళడే! అదీ ఆదివారంనాడు-ఈ సమయానికి . !

ఆశ్చర్యాన్నించీ తేరుకోకముందే అతను నన్ను చేరుకున్నాడు.

"ఇవిగో తాళం చెవులు నువ్వెళ్ళి లోపలకూర్చో . నేనూ, శారదా మరో పది నిముషాల్లో వస్తాం .." తాళం చెవులు చేతిలో పెట్టాడు.

"శారదగారు కూడా వాళ్ళింట్లోనే వున్నారా....." ఆ విషయం అర్థమైపోతూనేవున్నా, ఎందుకక్కడ వున్నారు అని అడగలేక అలా అడిగాను.

"మా ఇంటాయన కూతురు కమలని నువ్వు చూసే వుంటావ్... ఆ అమ్మాయిని చూట్టానికి ఇవాళ ఎవరోవచ్చారు..."

"అయితే మీరెందుకు ..."

"ఈ విషయాల్లో ఆయనకి ఎక్కువ అనుభవంలేదు. అందుకని నన్ను రమ్మన్నాడు..మేమో పదినిముషాల్లో వచ్చేస్తాము. నువ్వింట్లోకి వెళ్ళు... ." ఎంత త్వరగా వచ్చాడో అంత త్వరగానూ తిరిగి పక్కవాటాలోకి వెళ్ళిపోయాడు.

ఇక చేసేదిలేక నెమ్మదిగా రావ్ ఇంటి తాళం తీసి, లోపల పడకుర్చీలో కూలబడ్డాను.

ఈ పెళ్ళిచూపుల తతంగంమీద నాకేమాత్రం మంచి అభిప్రాయంలేదు


ఎవరెవరో వస్తారు నఖశిఖ పర్యంతం ఆ ఆడపిల్లని పరీక్షిస్తారు అన్నిటినీ భరిస్తూ ప్రాణంలేని వస్తువులా పడుండాల్సిందే ఆడపిల్ల! ఆమె అభిప్రాయాల్ని గమనించే మనిషే వుండరు—చివరికి ఆ పిల్ల తండ్రి కూడా!

ఇంత తతంగం నడిచిన తర్వాతకూడా ముఖ్యమైన బేరం కుదరక పోయిందా.... గోవింద ...!

మళ్ళీ ఆ ఆడపిల్ల మరికొంతమంది పరీక్షలకు గురికావల్సిందే!



కవితకి కార్టూన్ :




ఆరితేరిన సాలీడు అల్లుకుపోయిన
ఆకాశం గూడులో
చిక్కుబడి నెత్తురోడుస్తున్న
పురుగులాంటి సూరీడు

-దేవిప్రియ

పెళ్ళి చూపులు అయిందగ్గర్నించీ అతన్నే తన భర్తగా వూహించకుని ఎన్నో కలలు కంటారు ఎంతోమంది ఆడపిల్లలు. తీరా అతను చేసుకోనన్నేసరికి ఒలవంతాన ఆ కలలకి ఆనకట్టవేయాలి. తిరిగి మరో పెళ్ళికొడుకు....మరికొన్ని కలలు...

ఇలా ఆడపిల్లల్ని హింసించే మగవాళ్ళంటే వళ్ళుమంట నాకు ఆ విషయం రావ్‌కీ తెల్సు. తెలిసికూడా నేను వచ్చింతర్వాతకూడా రావ్ అలా పెళ్ళి చూపుల కార్యక్రమంలో మునిగిపోవడం ఏం నచ్చలేదు నాకు.

మరొకళ్ళూ మరొకళ్ళూ అయితే నేనంతగా పట్టించుకునేవాణ్ణిగాను నాకు ఆత్మీయుడు, ఆదర్శ భావాలుగల వ్యక్తి అయిన రావ్‌కూడా వాళ్ళింటాయన లాంటి వాళ్ళని అలా ప్రోత్సహించడమేమిటి? ఈ విషయంలో నా నిరసనని రావ్ రాగానే చెప్పేయాలి....

## వాతావరణ సూచన

ప్రజావాణి !
వాతావరణ హెచ్చరిక !
పీడిత ప్రజాహృదయ సంద్రంలో
విన్నఏర్పడిన చైతన్య
వాయుగుండం
నేడు సమరానికి చేరువగా
కేంద్రీకృతమై ఉంది
రాగల కొద్దికాలంలో
దాడులతో కూడిన వాయువు
వీస్తుంది
పోటెక్కిన జనవాహిని
'తూర్పు' తీరం తాకుతుంది.

పి. గణేశ్ బాబు

"పవిట్రాయ్... ..మనుషు లొచ్చింది కూడా గమనించకుండా తెగ ఆలోచించేస్తున్నావ్....!" నా ఆలోచనల్లో రావ్ వచ్చింది కూడా గమనించలేదు.

"అన్నయ్యగారికి మనమీద కోపం వచ్చి వుంటుంది" వెనకే వచ్చిన రావ్ భార్య శారద చిన్నగా నవ్వింది

"అవును! వచ్చింది.... మీరు కూడా ఇలాంటి వాటిని ప్రోత్సహించడం నాకేమీ బావుండ లేదండీ...." శారద వంక చూస్తూ అన్నాను. ఎంత అణచుకోవాలని ప్రయత్నించినా కోపం గొంతులోంచి బయట పడనే పడింది.

ఆ తర్వాత ఆ విషయం మీద వాళ్ళకి, నాకు మధ్య ఎంతో వివాదం నడిచింది. మామూలుకి భిన్నంగా ఆ రోజు కొంత ఇనీజీగానే గడిచింది నాకు.

సరిగ్గా ఈ సంఘటన జరిగిన వెలరోజుల కనుకుంటాను—లంచవర్లో టీ తాగు తున్నప్పుడు "రేపాదివారం పది గంటలకల్లా నువ్వు మా ఇంటికి వస్తున్నావ్" రావ్ మాటలు వింతగా అని పించాయి నాకు.

"ప్రతి ఆదివారం మీ ఇంటికి రావడం మామూలేగా! ఇవాళ మళ్ళీ ప్రత్యేకంగా చెప్పడం ఎందుకు?" అడిగాను అర్థంగాక.

"ఈసారి నువ్వు వచ్చేది ప్రత్యేకమైన పనోదాలోనే . .!"

"అంటే . ?"

"నువ్వు మాఇంటికి వస్తుంటే నిన్నెవో సార్లు చూసాడు మా ఇంటాయన. వాళ్ళ మ్మాయి కమలకి నీ సంబంధమైతే బావుం టుందని అతని ఆశ. అందుకని నిన్నెలాగైనా వప్పించి రేపాదివారం పెళ్ళిచూపులు ఏర్పాటు చేయమని ఆయన ఎంతగానో ప్రాధేయ పడ్డాడు ... ..."

రావ్ మాటలకి కొరడాతో వీపున కొట్టినట్లు వులిక్కిపడ్డాను.

వళ్ళు మండిపోయింది.

నాకీ పెళ్ళి చూపుల భాగోతం అంటే ఇకాకనే విషయం అతనికి తెల్సు. పైగా వాళ్ళింటాయన కూతురు పెళ్ళి చూపుల విషయంలోనే ఒకసారి మా ఇద్దరి మధ్యా స్పర్థవచ్చింది. ఈ విషయాలన్నీ మర్చిపోయి రావ్ నన్ను పెళ్ళిచూపులకు పిలవడం ఆశ్చర్యంతోపాటు కోపాన్నీ కల్గించింది. వెంటనే ఆ కోపాన్ని మాటల ద్వారా వెళ్ళ గక్కేశాను.

"నాకీ పెళ్ళిచూపులంటే సదభిప్రాయం లేదనే విషయం నీకు తెల్సు. అయినా నువ్వు నన్నిలా పిలవడంలో అర్థంలేదు..."

నా మాటలు రావ్ని బాధించినట్టున్నాయి. అతను మారు మాట్లాడలేదు.

రావే బిల్ చెల్లించాడు. ఇద్దరం రోడ్ మీద కొచ్చాం. నెమ్మదిగా ఆఫీస్వేపు నడక సాగించాం.

అతను మౌనం ...

నాకూ కల్పించుకుని మాట్లాడాలని పించలేదు.

నిశ్శబ్దం .. ...

రోడ్డ రకరకాల శబ్దాలతో మారు

మోగుతున్నా మా ఇద్దరి మధ్యా నిశ్శబ్దం... ....

దూరం తరిగిపోతోంది........

ఆ నిశ్శబ్దం మా ఇద్దరి మధ్యా దూరాన్ని పెంచుతోందేమో ననిపించింది హఠాత్తుగా.

వెంటనే "రావ్ ..." పలకరించాను.

రావ్ జవాబియ్యలేదు.

మళ్ళీ పిల్చాను.

జవాబులేదు.

దాంతో అతనికి కోపం వచ్చిందేమోననే అనుమానం వచ్చి మొహంకేసి చూశాను.

అపక్కనేవున్న బస్‌స్టాప్ కేసి చూస్తున్నాడు. నాకళ్ళూ అటు తిరిగాయి.

అక్కడో పదహారేళ్ళ పడుచు నిలబడుంది, అప్పుడే విచ్చుకుంటున్న పువ్వులా వున్న ఆమె అందం ఎవరినయినా ఆకర్షించి తీరుతుంది. తను తొడుక్కున్న పంజాబీడ్రస్‌లో ఆమె అందం మరింత విజృంభించింది. చేతిలోని పుస్తకాల్ని తన అందాలు ఎవరికీ కనబడ కూడదన్నట్టు గుండెలకి అడ్డం పెట్టుకుంది.

"ఆ అమ్మాయి చాలా బావుంది కదూ...." అన్నా నప్రయత్నంగా.

దానికీ జవాబియ్యలేదు రావ్.

"ఇట్లాంటి ఆడపిల్లల్ని చూస్తే ఎవరికయినా మతిపోతుంది. తప్పదు...." మళ్ళీ నేనే అన్నాను.

అదీ విన్నట్టులేదు రావ్.

ఆ అమ్మాయి వంకేచూస్తూ "మరో నాల్గయిదేళ్ళుపోతే మా పెద్దమ్మాయీ ఇలానే స్కూల్‌కి బయల్దేరుతుందేమో..." అన్నాడు.

ఉలిక్కిపడ్డాను.

ఇద్దరం మగవాళ్ళమే—కాకపోతే వయసులో కొద్దిగా తేడా అంతే!

ఆ అమ్మాయిలోని యవ్వనాన్ని నేను వెదుకుతుంటే, కూతురితో పోల్చుకుంటూ అతను చూస్తున్నాడు.

నా ఆలోచన నాకే సిగ్గనిపించింది.

రావ్ నామాటల్ని వినలేదు కాబట్టి సరిపోయింది. వింటే ఎంత నీచంగా అనుకునేవాడో....

వెంటనే నా అంతరాత్మ అందుకు ఎదురు తిరిగింది—

ఎందుకు అసహ్యించుకుంటాడు ? అతనికి పెరుగుతున్న ఆడపిల్లలున్నారు కాబట్టి అందరి ఆడపిల్లలోనూ అతను కూతుళ్ళనే చూసుకోగలడు —మరినేనో... .... పెళ్ళి కావలసిన వాణ్ణి. అందుకే కనిపించిన ప్రతి ఆడపిల్లలోనూ అందాలు వెదుక్కుంటున్నాను అందులో తప్పేంలేదు. తప్పు వయసుదే !

వెంటనే రావ్ వాళ్ళింటాయన గుర్తొచ్చాడు. ఆయన కూతురుకి పెళ్ళి చేయాలి. అందుకనే కాస్త యోగ్యతున్న యువకుడు కనిపించగానే అల్లుడవుతాడేమోననే అతతో పెళ్ళి చూపులకు పిలుస్తున్నాడు-అందులో అతనిదీ తప్పులేదు.

"రావ్....రేపాదివారం నువ్వు చెప్పినట్టుగానే పెళ్ళిచూపులకు వస్తున్నాను. ఆ విషయాన్ని ఆయనికి తెలియజెయ్...." అన్నాను వెంటనే.

ఇందాక పెళ్ళిచూపుల పేరెత్తగానే అంతగా చికాకు పడిపోయిన నేనేనా వెంటనే ఇలామాట్లాడింది అనిపించినట్టుంది అతనికి.

నా మోహంకేసి చూశాడు.

రక్కున తలకిందకి దించాను.

"నేనేదో బాధపడతానని నువ్వు రావద్దు...." ఆఫీస్ మెట్లెక్కుతూ అన్నాడు రావ్.

"నీకోసం వస్తానని నేనేమీ అనడంలేదు, మనస్ఫూర్తిగా రావాలనిపించే చెప్తున్నాను. కాకపోతే హడావిడిపడి పెద్దగా ఏర్పాట్లు మాత్రం చేయవద్దని చెప్పు.... మళ్ళీ కలుస్తా...." గబగబా నా సీట్ వేపు అడుగులువేశాను. ■